తెలుగు

పేపరు—II

(సాహిత్యం)

నిర్ణీత సమయం : మూడు గంటలు	గరిష్ఠ మార్కులు : 250

ప్రశ్నపత్రం నిర్దిష్ట సూచనలు

ప్రశ్నలకు సమాధానాలు రాయడానికి ముందు దయచేసి కింద పేర్కొన్న ప్రతి సూచనను జాగ్రత్తగా చదవండి.

ఇక్కడ ఎనిమిది ప్రశ్నలను రెండు భాగాలుగా విభజించడమయ్యింది.

అభ్యర్థి మొత్తం మీద ఐదు ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వవలసి ఉంటుంది.

ఒకటి, ఐదు ప్రశ్నలు తప్పనిసరి. మిగిలిన వాటిలో ఏ మూడింటికైనా ప్రతి భాగం నుండి కనీసం ఒక ప్రశ్నను ఎంపిక చేసుకొని రాయాలి.

ప్రతి ప్రశ్నకు లేదా ప్రశ్నలోని విభాగానికి కేటాయించిన మార్కులు ఆ ప్రశ్న పక్కనే సూచించడమయ్యింది.

సమాధానాలు తప్పనిసరిగా తెలుగులోనే రాయాలి.

ప్రశ్నలలో సూచింపబడిన పదపరిమితిని పాటించాలి.

పరుసు క్రమంలో రాసిన ప్రశ్నలే పరిగణనలోకి వస్తాయి. కొట్టివేయకపోతే పాక్షికంగా రాసిన సమాధానాలు కూడ పరిగణనలోకి వస్తాయి. ప్రశ్న-జవాబు లభు పత్రంలో భాగంగా విడిచిపెట్టిన ఏ ఒక్క పుటను గానీ, పుటలోని కొంత భాగాన్నిగానీ తప్పనిసరిగా కొట్టివేయాలి.

TELUGU

PAPER—II

(LITERATURE)

Time Allowed : Three Hours	Maximum Marks : 250

QUESTION PAPER SPECIFIC INSTRUCTIONS

Please read each of the following instructions carefully before attempting questions

There are EIGHT questions divided in two Sections.

Candidate has to attempt FIVE questions in all.

Question Nos. **1** and **5** are compulsory and out of the remaining, THREE are to be attempted choosing at least ONE question from each Sections.

The number of marks carried by a question/part is indicated against it.

Answers must be written in TELUGU.

Word limit in questions, wherever specified, should be adhered to.

Attempts of questions shall be counted in sequential order. Unless struck off, attempt of a question shall be counted even if attempted partly. Any page or portion of the page left blank in the Question-cum-Answer Booklet must be clearly struck off.

Optional Province · optionalprovince.com

SECTION—A

1. ఈ క్రింది పద్యభాగాలను సూచించిన విధంగా వ్యాఖ్యానించండి : 10×5=50

(a) ఈ క్రింది పద్యంలోని రూపకాలంకార ఔచిత్యాన్ని విశ్లేషించండి :

వనజ భవప్రభావుడగు వాని వసిష్ఠునపత్య శోకమ
న్వన నిధిలోన ముంచిన యవారిత సత్వుడు నిన్ను దొట్టియీ
యనిమిషులెల్లవానికి భయం పడుచుందు రట్టియుగ్ర కో
పనుకడకిప్పుడేగుమని పాడియె యిప్పని నన్నుఁ బంపగన్

(b) ఈ క్రింది పద్యంలోని విశేషాంశములను వివరించండి :

యుద్ధము మీది వేడ్యయు మహోగ్ర విరోధుల నల్కజేయుద
ర్పోద్ధతియున్ సుయోధనుని యున్నతి సైపనియేపు రజ్య సం
సిద్ధి నిజాగ్రజన్మునకుఁ జేయు తలంపును గల్గునీ వసం
బద్ధములైన వాక్యములు పల్కుట యొప్పునె కీచకాంతకా

(c) ఈ క్రింది పద్యంలోని వ్యంగ్యాన్ని విశ్లేషించండి :

అశన మబ్బక యున్ననైనను శివరాత్రి
యోరంత ప్రొద్దును నుపవసించె
నోగిరంబు హరింప నొనవెట్టుకొనియైన
వేగునంతకుఁ జేసె జాగరంబు
పాత్రావలోక నోపాయంబునకు నైన
వెలనైన దీపంబు వెలగ జేసెఁ
జూడ నొల్లక యైన జూచె నీశ్వరు మౌళిఁ
బరులు చేసిన యట్టి ప్రసవపూజఁ
జచ్చె విధిమూడియైనను జంద్రధరుని
నగరి మోసాలఁ బెంద్రోప నట్టనడుమ
సూక్ష్మదృష్టి విచారించి చూచినప్పు
డింత కంటెను ధర్మంబు లెవ్వి కలవు?

(d) ఈ క్రింది పద్యభావంలోని ఉచితనుచితాలను వివేచించండి :

పెనిమిటి దేశాంతరియై
చనినన్; భవదీయమైన సంతతి నాము
ప్పున కయ్యెడు ననుచును, ద
జ్జననంబున కెదురు చూతు సతతము నాత్మన్

(e) ఈ క్రింది పద్యాన్ని పౌరాణిక దృష్టితో వివరించండి :

అంబర వీధి నిల్చి త్రిదశాంతకు లెంతయునేచి, రక్తమాం
సంబులు గాధి నందనుని జన్నము పైఁ గురియంగ, నంతలో
నంబర రత్న వంశ కలశాంబుధి చంద్రుడు, రామచంద్రుడు
గ్రంబుంగఁ ద్రుంచెఁ జండ బలగర్వులఁ దమ్ముడు దాను నొక్కటై

Optional Province · optionalprovince.com

2. (a) మూలభారతంలో లేని ఏయే కల్పనలు దుష్మంత చరిత్రకు వన్నె తెచ్చినవో చర్చించండి. 20

(b) గుణనిధి కథను ఆధారంగా చేసుకుని కాశీ ఖండము నాటి సామాజిక స్థితిగతులను సమీక్షించండి. 20

(c) మొల్ల రామాయణంలోని పాత్రల చిత్రణంలో వ్యక్తమైన సున్నితత్వాన్ని వివరించండి. 10

3. (a) శ్రీకృష్ణరాయభార ఘట్టంలో ధర్మరాజు వాక్ చాతుర్యాన్ని వివరించండి. 20

(b) శాలిసుడి పాత్రను మనోవైజ్ఞానిక దృష్టితో విశ్లేషించండి. 20

(c) ఆంధ్రనాయక శతకంలోని శ్లేష చమత్కారాలను వివేచించండి. 10

4. (a) దుష్మంతుడి పాత్ర చిత్రణంలోని వైరుధ్యాలను చర్చించండి. 20

(b) శ్రీకాకుళాంధ్రదేవుని వర్ణనముల ఔచిత్యాన్ని విశ్లేషించండి. 20

(c) కాళహస్తీశ్వరమాహాత్మ్యంలోని కవితా నిర్మాణ శిల్పాన్ని విశ్లేషించండి. 10

SECTION—B

5. (a) ఈ క్రింది పద్యంలోని వర్ణనా నైపుణ్యాన్ని వివరించండి : 10

గ్రీష్మవేళా నిరాకృతి మేఘుగర్భ
ఘూర్ణిత నైఋరీ నేమి నిస్వనములు
చలిత నైలాగ్ర నిర్ఝరిణీవిధా భద్ర
జాత్యశ్వ దివ్య హేషా స్వనములు
కుద్దాల శాతోగ్ర ఖర విఘట్టిత ధరా
చలులోద్ధత పరాగ సంచయములు
ముత్తప్తదాహా సంరావత్కశాగ్ర సం
చాలనోద్భూత నిస్సానకములు
మెరుముఱురుముఱై వచ్చి నిమేషమందఁ
దాఁటిపోయె రాజుతుని స్యందనము కదలి

(b) ఈ క్రింది కవితా ఖండికలను నవ కవితా లక్షణాలతో సమన్వయం చేయండి : 10

తిమిరలతి తారకా కుసుమములఁ దాల్చి
కర్కశ శిలయు నవజీవ కళలదీర
ద్రోడు మోక చివురులెత్తి మురువుమీఱ
జగమునిండ స్వేచ్ఛాగాన ఝరులు నింతు

శౌర్య కౌటిల్య కల్పిత కథన దాస్య
శృంఖలములు తమంతనె చెదరిపోవ
గగనతలము మార్మ్రోగగ కంఠమెత్తి
జగము నిండ స్వేచ్ఛాగాన ఝరులనింతు

Optional Province · optionalprovince.com

చిత్తమానంద మరీచికల సోల
హృదయమానంద భంగ మాలికల దేల
కనుల నానంద జనితాశ్రు కణములూర
జగము నిండ స్వేచ్ఛగాన ఝురుల నింతు

యుగయుగంబుల నీశ్వర యోధులగుచు
స్వేచ్ఛకై ప్రాణ సుమములర్పించు వారి
అమల జీవిత ఫలము ధన్యతను గాంచ
జగము నిండ స్వేచ్ఛాగాన ఝురుల నింతు

(c) ఈ క్రింది ఋక్కులను సామాజిక దృష్టితో వ్యాఖ్యానించండి : 10

కుక్కపిల్లా, అగ్గిపుల్లా, సబ్బుబిల్లా-
హీనంగా చూడకు దేన్నీ
కవితామయమేనోయ్ అన్నీ!
రొట్టెముక్కా, అరటితొక్కా, బల్లచెక్కా-
నీవేపే చూస్తూ ఉంటాయ్
తమ లోతు కనుక్కోమంటాయ్!
తలుపు గొళ్ళెం, హారతి పళ్ళెం, గుర్రపు కళ్ళెం -
కాదేదీ కవిత కనర్హం
ఔనౌను శిల్ప మనర్హం!
ఉండాలోయ్ కవితావేశం
కానీవోయ్ రస నిర్దేశం
దొరకదటోయ్ శోభాలేశం!
కళ్ళంటూ ఉంటేచూసే,
వాక్కుంటేవ్రాసే!
ప్రపంచమొక పద్మవ్యూహం
కవిత్వమొక తీరని దాహం

(d) ఈ క్రింది పద్యాన్ని తాత్విక దృష్టితో విశ్లేషించండి : 10

పుట్టంగావలె సత్కవీశ్వరుడు నీ పుణ్యాన మా వంశపుం
బుట్టం జీలిచి కొంచు సంచిత కళాపూర్ణ ప్రభారాశియై
పుట్టం గూడదు పుట్టినం గలుగ వెప్పున్ నిండు సన్మానముల్
గట్టాయుచ్చత నీచతాయుత వితర్క భ్రష్ట దేశంబునన్.

Optional Province · optionalprovince.com

(e) ఈ క్రింది కవితా ఖండికలను కాల్పనిక దృష్టితో వివేచించండి : 10

పసుపు మించుల చోళమేదీ
పసిడియంచుల చేలమేదీ
కర్ణతాటంకమ్ములేవీ
కాంచనౌధ్యాణమ్మదేదీ?
ఆమె వెన్నెల యౌనో? వెన్నెల
ఆమెయో? యన కానుపించెను
కాదు; వెన్నెల తరుణి వేషము
కట్టెనో యనగా స్ఫురించెను.

6. (a) ఆధునికతను నిర్వచించి, గురజాడ రచించిన మూడు కథానికలకు అన్వయించండి. 20

(b) ఆధునిక కవిత్వంలో 'ఆంధ్ర ప్రశస్తి' స్థానాన్ని అంచనా కట్టండి. 20

(c) 'ప్రతిఘటన చైతన్యధార - జాషువా కవిత్వం' అని నిరూపించండి. 10

7. (a) తెలుగు సాహిత్యంలో 'మహాప్రస్థానం' సృష్టించిన ప్రకంపనలను విశ్లేషించండి. 20

(b) 'భావ కవితా ప్రవర్తకుడి'గా కృష్ణశాస్త్రిని సమీక్షించండి. 20

(c) 'కర్పూర వసంతరాయలు' కావ్యంలోని వర్ణనా నైపుణ్యాన్ని విశ్లేషించండి. 10

8. (a) శారదలేఖల్లో వ్యక్తమైన సామాజిక పరిణామాలను వివరించండి. 20

(b) ఆత్రేయ ఎన్.జి.వో. నాటకం ఏ ప్రజాశ్రేణి మనస్తత్వ చిత్రీకరణమో చర్చించండి. 20

(c) 'అల్పజీవి' నవలాధారంగా రా.వి. శాస్త్రి రచనా విలక్షణతను వివరించండి. 10

★ ★ ★

Optional Province · optionalprovince.com